




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 28 జనవరి 2026


# గుంతల రహదారులు..వాహనదారులకు నరకయాతన

## కొండాపూర్ మండలంలో పూర్తిగా ధ్వంసమైన రోడ్లు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని ప్రధాన గ్రామీణ రహదారులు పూర్తిగా ధ్వంసమై వాహనదారులకు నరకయాతనంగా మారాయి. గాజులగూడెం నుంచి గుంతపల్లి మీదుగా గుంతపల్లి గేటు వరకు, గొల్లపల్లి నుంచి పరమేశ్వర ఆలయం మహ్మదాపూర్ వరకు, కోనాపూర్ గేట్ నుంచి మారేపల్లి వరకు, దొబ్బకుంట తాండా నుంచి మాచేపల్లి, గోటిలగుట్ట తాండాల నుంచి మారేపల్లి వరకు వేసిన రోడ్లు పూర్తిగా కంకర తేలి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి.

ప్రతి అడుగులో ప్రమాదమే

రోడ్లపై కంకర పూర్తిగా పైకి తేలిపోవడంతో పాటు, భారీ గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో, ట్రాక్టర్, లారీ డ్రైవర్లు

మిగతా 2 లో..



## నేటి నుంచి సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం...

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్ గ్రామంలో నేటి నుంచి సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమై ఈ నెల 31 వరకు కొనసాగనున్నట్లు కూటిగల్, రెడ్యానాయక్ తండ గ్రామల సర్పంచ్ లు

మిగతా 9 లో..

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి, తూప్రాన్ మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా

మిగతా 2 లో..

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం దిశా నిర్దేశం

### మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం.... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు .



మిగతా 2 లో..

## చిరిగిన జాతీయ జెండా తొలగింపు

### నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందించిన అధికారులు



**జిన్నారం మేజర్ న్యూస్:**

గణతంత్ర దినోత్సవ సంబరాలు జరుగుతున్న వేళ జాతీయ జెండాకు అవమానం శీర్షికన నేటి దినపత్రిక సూర్యా లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.ఈ మేరకు మంగళవారం డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు

మిగతా 2 లో..

## అభాగ్యుడి దీనగాథ...

### -ఆపన్నహస్తం కోసం దివ్యాంగుడి వేడుకోలు

2 లో..

# గుంతల రహదారులు..వాహనదారులకు నరకయాతన

(మొదటి పేజీ తరువాయి..)

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది.

**గుంతలే ప్రాణం తీసిన ఘటన**

గత రెండు నెలల క్రితం గుంతపల్లి పరిసర ప్రాంతంలో రోడ్డుపై గుంతలను తప్పించబోయిన ఓ ద్విచక్ర వాహనదారుడు అదుపు తప్పి లారీ కింద పడి మృతి చెందిన ఘటన ప్రజలను కలచివేసింది. అయినా అధికార యంత్రాంగం కళ్లుమూసుకున్నట్లే ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మైన్ లారీలు, వెంచర్లే కారణమా?**

వెంచర్ల ఏర్పాటు కోసం కంకర, సిమెంట్, మట్టి తరలిస్తున్న మైనింగ్ లారీలు రాత్రింబవళ్లు అధిక లోడుతో వెళ్లడం వల్లే రోడ్లు పూర్తిగా పాడైపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లారీలు నిబంధనలు పాటించకుండా దూసుకుపోతుండటంతో రహదారుల పరిస్థితి దారుణంగా తయారైందని చెబుతున్నారు.

**ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం**

పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా రోడ్ల పరిస్థితిని పట్టించుకోలేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ & బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాడైన రోడ్లపై సర్వే చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉన్నా ఇప్పటి వరకు చర్యలు లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. తక్షణమే రోడ్లు బాగుచేయాలి పూర్తిగా ధ్వంసమైన రహదారులను వెంటనే మరమ్మతులు చేసి, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని కొండాపూర్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రాణాలు పోయే పరిస్థితిని అరికట్టాలని కోరుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం దిశా నిర్దేశం

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సజావుగా సాగాలంటే ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు అన్నింటినీ తూచా తప్పకుండా పాటించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలు సిద్ధం చేశామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.నామినేషన్ సెంటర్లలోని అన్ని గదులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నోటిఫికేషన్ వెలువడినందున వెంటనే ఎంసీసీని అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల సందర్భంగా సీజర్లు, రోజువారి నివేదికలు తదితర అంశాల్లో పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, జోనల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన జర్నలిస్టులు....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్దూరు మండలంలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీద అవార్డు అందుకున్న ఉత్తమ అధికారులు మద్దూరు పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, రేబర్తి పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రత్న పరశురాం, లను మద్దూరు జర్నలిస్టులు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మేక వెంకటేశ్వర్లు, దాసు మహేందర్, పాకాల రాజ్ కుమార్, ఆలేటి రవి, రజక సంఘం నాయకులు పిడిశెట్టి రాజు, తదితరులు ఉన్నారు

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పి సీఈవో ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీలు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు, పాల్గొన్నారు.

## చిరిగిన జాతీయ జెండా తొలగింపు

(మొదటి పేజీ తరువాయి..)

సిబ్బంది స్థానిక కుడి కుంట బతుకమ్మ ఘాట్ వద్ద చిరిగిన జాతీయ జెండాను తొలగించారు.అధికారుల చర్య పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఇటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలోను ఇలాంటి సంఘటనే చోటు చేసుకుందనే వాపోయారు. ఇలాంటివి చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

## అభాగ్యుడి దీనగాథ...

**తూప్రాన్, జనవరి, 27, మేజర్ న్యూస్:-**



తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన వంగ జనార్ధన్ దురదృష్టవశాత్తూ ఎడమ కాలు తొలగించాల్సి వచ్చింది. ప్రస్తుతం వైద్యుల సూచనల మేరకు కుడి కాలు కూడా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన ఈ దివ్యాంగుడి పరిస్థితి దయనీయంగా మారింది. జీవనాధారం కోల్పోయిన జనార్ధన్ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. ఆయనకు కృత్రిమ కాళ్లు ఏర్పాటు చేయడం, రోజువారీ అవసరాల కోసం మూడు చక్రాల వాహనం అందించడం అత్యవసరంగా అవసరమైంది.ఈ నేపథ్యంలో దయగల మనసున్న దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మానవీయ కోణంలో స్పందించి సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. సహాయం చేయదలచిన వారు **95732 85463** నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## పథకం పేరు మార్పును వెనక్కి తీసుకోవాలి..

-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి.
-ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ కవిత



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదని.కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో సర్పంచ్ ముక్కిస కవిత మంగళవారం ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో రత్నాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఉపాధి హామీ పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కవిత సూచించారు.ఉప సర్పంచ్ గంగాధర హరీష్,పంచాయతీ కార్యదర్శి అనూష,కాంగ్రెస్ గ్రామ శాఖాధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ.

**మేజర్ న్యూస్, కొండపాక :**

మండల పరిధిలోని దుద్దెడ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం శానిటరీ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మిద్దె శివ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రతలో కార్మికుల పనితీరు గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, మహమ్మద్ నవీద్, జక్కుల ఓజయ్య, గూడెం శంకర్, గున్నాల నరేష్, లతో పాటు నాయకులు పల్లె యాదగిరి, పెద్దంకుల దేవేందర్, మాజీ వార్డు సభ్యులు కొమ్ము స్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పదవి పుట్టిందే రాహుల్ గాంధీ ఇంట్లో

# ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని బీజేపీ ప్రభుత్వం అవమానించింది

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజకీయ సంప్రదాయం ఎలా ఉండేది..? ఇప్పుడు ఎలాంటి సంప్రదాయం వచ్చింది..? స్వాతంత్రం వచ్చిన తర్వాత.. నెహ్రూ..ఇందిరా గాంధీ... రాజీవ్ గాంధీ... సోనియా గాంధీ లు సంప్రదాయాలు పాటించారు ప్రధాని జెండా ఎగరేస్తే.. ప్రతిపక్ష నాయకుడు ముందు వరుసలో కూర్చోబెట్టేవారు అది రాజ్యాంగం ఇచ్చిన మర్యాద... ప్రజలు ఇచ్చిన హక్కు 26 జనవరి వేడుకల్లో రాహుల్ గాంధీని మూడో లైన్ లో కూర్చోబెట్టి అవమాన పరిచారు.బీజేపీ ప్రవర్తన ప్రజలు గమనించాలి మోదీ ప్రభుత్వం సాంప్రదాయాలు పక్కన పెట్టింది రాహుల్ గాంధీ ఏం ఫీల్ కారు.. ఎందుకు అంటే రాహుల్ గాంధీ ఇంట్లోనే ప్రధాని పోస్ట్ పుట్టింది మోదీ ఇంట్లో ప్రధాని పోస్ట్ పుట్టలేదు ప్రధాని పోస్టు పుట్టిందే రాహుల్ గాంధీ ఇంట్లో న్యాయమైన పాలన...పేదలకు అండగా ఉండే పాలన.. అందించింది రాహుల్ గాంధీ కుటుంబం ఐదో వరసలో కూర్చోబెట్టినా... రాహుల్ గాంధీ ఏం ఫీల్ కారు 47 ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని పాలించింది పద్దతి లేని పాలన.. కనపడుతుంది రాహుల్ గాంధీ ఆలోచన... మాట..ప్రవర్తన అంతా సింహం లాగ ఉంటుంది సింహం కి సింహాసనం అవసరం లేదు..సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం మోదీ సింహాసనం మీద కూర్చుంటే నే...ప్రధాని అంటారు.ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో మోదీ నీ పులి లెక్క వెంటాడింది. బీజేపీ నీ దేశ ప్రజలు మంచి పాలన ఇవ్వండి అని అధికారం ఇచ్చారు కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని అధికారం ఇవ్వలేదు ప్రజలు రాహుల్ గాంధీ కుటుంబం పై రాజకీయంగా కుట్రలు చేయడం మానుకోండి వాజపేయి లాంటి వాళ్ళు పార్లమెంట్ లో ఉండాలి ..ప్రతిపక్షం సభలో ఉంటేనే లోటుపాట్లు తెలుస్తాయి అని ఇందిరాగాంధీ గౌరవం ఇచ్చేది వాజ్ పాయి.. అద్వానీ లాంటి వాళ్లకు ముందు వరుసలో కూర్చోబెట్టి మర్యాద ఇచ్చింది ఇందిరా.. రాజీవ్ గాంధీ ఎందుకు సంప్రదాయాలు పక్కన పెడుతున్నారుఇప్పుడున్న జనరేషన్ కి ఏం చెప్పదలచుకుంటున్నారు. ధర్మం అంటారు..దాన్ని పాటించరుదేవుడు అంటారు.. పద్ధతులు పాటించరుప్రధాన మంత్రులు వస్తారు పోతారు కానీ చరిత్రను కాలరాయలేరుఒక్క నిజాం ను వదిలేసి... మిగిలిన నిజాం నవాబులను ప్రజలు గుర్తు చేసుకుంటారుబీజేపీ ఎంత సేపు ప్రజల్లోకి చెడును ఎలా జొప్పించాలి అనేది చూస్తుందిప్రజలను ట్రాప్ చేయడం ఎలా అనేదే బీజేపీ పాలసీ..అంతకు మించి ఏం లేదులిఅని జగ్గారెడ్డి అన్నారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న ఎఇఓ కళ్యాణ్.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఏ ఈ ఓ కళ్యాణ్ కు, ఉత్తమ సేవ అవార్డు లభించింది. 26 -01 -26 గణతంత్ర దినోత్సవం నాడు, కళ్యాణ్, జిల్లా కలెక్టర్ ప్రవీణ , టి జి ఐ సి సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. కళ్యాణ్ మాట్లాడుతూ! నా ఉత్తమ సేవలు గుర్తించి, అవార్డు అందజేసిన పెద్దలకు హృదయపూర్వక నమస్కారములు. అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితంలో మరింత కష్టపడి పని చేయాలని, ఈ అవార్డు నాకు రైతుల పట్ల బాధ్యత పెంచింది అన్నారు. తాను పనిచేస్తున్న గ్రామాలలో రైతులు కళ్యాణ్కు అవార్డు వచ్చిందంటే మురిసిపోతున్నారు. మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుచున్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ, టి జి ఐ సి సి ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తోపాటు, జిల్లా అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభం



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని మధులైతాండలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ముఖ్య అతిధిగా పాల్గొని టోర్నమెంట్ ను ప్రారబించడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాలీబాల్ క్రీడలను నిర్వహించడం సంతోషకరమని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రూడాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు పవన్ రాథోడ్ కు అభినందనలు తెలుపుతు క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలని క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరుస్తు ఉన్నత స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ చందర్ పవార్,మాజీ సర్పంచ్ శంకర్,నాయకులు గోపాల్, డి మాణిక్ ప్రభు గౌడ్, చెంగల్ జైపాల్, ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్ రాథోడ్, ధర్మ పవార్, పుండ్లిక్ పవర్, జేసింగ్, దేవి దాస్, కిషన్, శెట్టి పవార్, గణేష్, విఠల్, బ్రహ్మానంద, దుర్గా దాస్,నరేందర్, మిథున్ రాథోడ్, మేఘనాథ్, మస్చెందర్, నాగేందర్, నాగు, వివేకానంద, అరవింద్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ తప్పనిసరి సేవలే చిరస్థాయి

## ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మికి సన్మానం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని కొండాపూర్ మండల విద్యాధికారి దశరథ్ అన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని మన్సన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మిశ్రీనివాసచార్యులు దంపతులను ఏఎంఓలు దశరథ్, భీమ్‌సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలు, బొకేలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విజయలక్ష్మి అందించిన సేవలను వక్తలు కొనియాడారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామచందర్ రెడ్డి, తెలుగు పండితులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, అయితే ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలే పేరు ప్రఖ్యాతులను తీసుకొస్తాయని అన్నారు. అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కష్టతరమైనదని, విద్యార్థుల జీవిత దిశను మలిచే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి, గుంతపల్లి ప్రధానోపాధ్యాయులు వటపత్రశాయులు, లక్ష్మయ్య, మన్సన్‌పల్లి పాఠశాల ఇంచార్జి శైలజ, ఉపాధ్యాయులు లావణ్య, వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామపంచాయతీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జీవన జ్యోతిర్లింగ శివాలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న మహాబలిపురం మరకత లింగం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్ర శివారులోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మించిన జీవన జ్యోతిర్లింగ శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆలయంలో ప్రత్యేకంగా మరకత లింగం ప్రతిష్టాపన చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. కాగా మహాబలిపురం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన మరకత లింగం ఆలయంలో ప్రతిష్టిస్తే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు చేపట్టేందుకు కమిటీ సభ్యులు, పెద్దలు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్



**నారాయణఖేడ్, మేజర్ న్యూస్...**

.ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్. ఆర్.పి.సి2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవోదయ సిద్దు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్దు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# హైడ్రా కమీషనర్ రంగనాథ్ రాయసముద్రం చెరువు పర్యటన.





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ వద్ద ఉన్న రాయసముద్రం చెరువు అభివృద్ధికి హెచ్ఎండిఏ ద్వారా సుమారు 10.00 కోట్ల సుందరీకరణ పనులు,జిహెచ్ఎంసి ద్వారా 2.50 కోట్ల చెరువులోకి మురుగు నీరు మళ్లింపు కొరకు నిధులు అయి,అభివృద్ధి చేద్దాం అంటే భేల్ సంస్థ పనులు చేయనీయకుండా ఆపుతుంది అని మొన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ గారిని కలిసిన సందర్భంగా ఈరోజు కాలనీ అధ్యక్షులు మల్ల రెడ్డి మరియు అన్ని విభాగాల అధికారులతో కలిసి కమీషనర్ కార్పొరేటర్ పుష్పనగేష్ రాయ సముద్రం చెరువు వద్ద హైడ్రా అధికారులు, డిప్యూటీ కమీషనర్ ప్రదీప్,హెచ్ఎండిఏ ఎస్ఈ రజిత, డిఈ రంజిత్,ఇరిగేషన్ విభాగ డిఈ రాజశేఖర్, తహసీల్దార్ సరస్వతి,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ వెంకటరమణ,లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగనాథ్, జిహెచ్ఎంసి ఏసిపి పవన్,భెల్ ఏజీఎం సూరన్ ప్రసాద్ లతో పర్యటించడం జరిగింది. అధికారాలతో,భెల్ సంస్థ తో మాట్లాడి,చెరువు చుట్టూ పర్యటించి,చెరువు వద్ద మురికి నీటి డైవర్షన్ చేస్తున ప్రదేశాన్ని చూసి,అధికారులకు సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తే భెల్ యాజమాన్యానికి, చుట్టుప్రక్కల నివాసులకు ఉపయోగకరం అవుతుంది అని తెలిపారు. చెరువు చుట్టూ తిరిగి,తూము,నాలా అన్ని చూసారు. పనులు జరగకుండా ఆపితే ఎంతటి వారికైనా కేసు లు తప్పవు అని హెచ్చరించిన హైడ్రా కమీషనర్ .అలాగే ఈ సమస్యలు పరిష్కరించడానికి చీఫ్ మినిస్టర్ కార్యాలయానికి అన్ని వివరించి హైడ్రా టేక్ అప్ చేసి ఇంకా మంచిగా కూడా అభివృద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు. పనులు తప్పకుండా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు రాయ సముద్రం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా చెయ్యడానికి తమవంతు కృషి చేసి ముందుకు తీసుకెళ్తాం అని కమీషనర్ గారి తెలిపారు.



# రాయికోడ్ లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించిన సర్పంచ్

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం నాడు పారిశుద్ధ్య పనులలో భాగంగా మంగళవారం నాడు మోరీలు తీయడం,చెత్తను తొలగించడం జరిగింది. ఈ పనులను సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం,ఉప సర్పంచ్ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం తెలిపారు.

# ఘనంగా జెండా పండుగ



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

77 వ ఘనతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయజేండాను ఎగురావేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంటు విద్యాసాగర్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలు లోకి వచ్చిన జనవరి 26 అని డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం నిర్మాత అని ఈ రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాల కు రిజర్వేషన్ లు వచ్చాయని తద్వారా వారి జీవితాలల్లో గణనీయమైన మార్పు వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్ మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత స్థితి లోకి వచ్చారని అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఖలీల్, గ్రామ పెద్దలు సంగన్న పాటిల్, మామిడ్గి నర్సింలు, ఎక్బాల్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాద్యాయులు పాండు, సంగమణి, అంగన్ వాడి టీచర్లు అక్కమహాదేవి, జయశీల చిన్నారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం'

## రాష్ట్ర యువత నాయకులు వెంకటేష్ గౌడ్

## ఊట్లలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం

**జిన్నారం మేజర్ న్యూస్:**



మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జిన్నారం మున్సిపాలిటీలోని ఊట్లలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పార్టీ రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దేశానిర్దేశం చేశారు. స్థానిక నేతలతో మమేకమై గెలుపు వ్యూహాలను రచించాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలను నేరుగా కలుస్తూ ఓటర్ల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులను ఏకం చేస్తూ ప్రచార పర్వంలో దూసుకుపోవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అంతిమంగా మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరేల ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని ఈలింగ్ ట్రీ హాస్పిటల్ లో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శివరాజ్, నిఖిత ఆధ్వర్యంలో రెండు రోజులు విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనవరి 25,26 వ తేదీలలో హాస్పిటల్ ఆధ్వర్యంలో రోగులకు విజయవంతం గా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. తమ హాస్పిటల్ లో అన్ని వసతులు రోగులకు నాణ్యమైన ఆపరేషన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్నామని సంగారెడ్డి ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలంటూ ఆవాజ్ వినతి



**అమీన్‌పూర్ మేజర్ న్యూస్**
అమీన్‌పూర్ మండల పరిధిలో ముస్లిమ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటూ ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు జిలానీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం అమీన్‌పూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతూ.. ముస్లిమ్ సమాజం ప్రధానంగా విద్య, ఉపాధి, ఇండ్లు, రేషన్ కార్డుల సమస్యలతో ఇబ్బంది పడుతుందన్నారు. ముస్లిమ్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడం వల్ల వారి విద్యకు తీవ్ర ఆటంకం కలుగుతోందన్నారు. అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకపోవడం.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వకపోవడం వల్ల ఆర్థికంగానూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మైనార్టీ సంక్షేమ పథకాలు కూడా అర్హులకు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు. షాదీ ముబారక్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, మైనార్టీ బస్తీల్లో వీధిలైట్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలని పేర్కొన్నారు. మైనార్టీ రుణాల అప్లికేషన్ల గడువు పొడగించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మైనార్టీలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆపదలో పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:** ఆపద సమయంలో పేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన ఆరేళ్ల శంకర్ కు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్ వో సి పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ మేరకు ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్‌ఓసి పత్రాలను బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణ...

## అడిషనల్ కలెక్టర్ పాండు

## మున్సిపల్ కమిషనర్లు,ఆర్వోలు, ఏఆర్వోలు, టిఓటి లకుశిక్షణ తరగతులు




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించి విజయవంతమైన ఎన్నికలకు తోడ్పడాలని అడిషనల్ కలెక్టర్ పాండు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, టి ఓ టి లకు శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు పాల్గొని మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఎన్నికల అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఎన్నికల నిర్వహణ లో అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, అధికార పరిధి, ఎన్నికల నిబంధనల అమలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై పలు కీలక సూచనలు చేశారు.అనంతరం శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం నిబంధనలు, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ రోజు చేపట్టాల్సిన చర్యలు, ఓట్ల లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్రంగా వివరించి మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, టి ఓ టి లకు అవగాహన కల్పించారు.శిక్షణ సమయంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 11 మంది మున్సిపల్ కమిషనర్లు, 103 మంది రిటర్నింగ్ అధికారులు, 103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు,22 మంది ట్రైనింగ్ ఆఫ్ ట్యూటర్స్ శిక్షణ పొందారు.ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామాచారి, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, టిఓటీలు పాల్గొన్నారు.



# వారానికి ఐదు రోజులు పని దినాలు అమలు చేయాలని బ్యాంకర్ల ధర్నా




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
మంగళవారం సంగారెడ్డి లోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని ధర్నా చేపట్టారు. ఉద్యోగంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని, అధిక పని భారం, కుటుంబంతో, పిల్లలతో సమయం కేటాయించలేక పోతున్నామని వారు అన్నారు. సరిపడా సిబ్బంది నియామకం చేపట్టాలని, ఉద్యోగుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని వారు అన్నారు.

# డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఐదు కోట్ల 65 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో 5 కోట్ల 65 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. హాజరైన స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు.

# కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కంది సూర్య మేజర్ న్యూస్**



కంది మండలం చేర్యాల గ్రామంలో మంగళవారం కూరగాయల మార్కెట్ ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఊరి ప్రజల సౌలభ్యం, కోరిక మేరకు మార్కెట్ ను ప్రారంభించామని గ్రామ సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆంజనేయులు, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, కాశీపూర్ సర్పంచ్ కృష్ణ గౌడ్, కార్యదర్శి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలి**

**నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి, తూప్రాన్ మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, తాహాసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలన్నారు.నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలనీ,జిల్లా లో మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పూర్తి అయిందని,తూప్రాన్ లో 16 వార్డు లకు గాను ,32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 150 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు.ఈ మున్సిపల్ ఎన్నికల యొక్క నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి..

**వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి..**

**మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్..**




**పెద్ద శంకరంపేట. మేజర్ న్యూస్**

. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పి మహేందర్ పేర్కొన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని బాయ్ కాడికి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో మహిళ సంఘాలకు సంబంధించిన మహిళలకు. యువకులకు గ్రామస్తులకు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రహదారి నిబంధనలు మరియు ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్. సీటు బెల్టు ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రహదారి ప్రమాదాల వల్ల జరిగే నష్టాలు తదితర అంశాలపై వివరించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు తో పాటు వాహనాలు నడిపేవారు కూడా తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. 161 జాతీయ రహదారిపై ఎట్టి పరిస్థితుల్లో వ్యతిరేక దిశలో వాహనాలు నడపవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్. పెద్ద శంకరంపేట అల్లాదుర్గం ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి. శంకర్. ఎన్ హెచ్ ఏ ఐ సిబ్బంది. మహిళా సంఘాల బాధ్యులు. యువకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు..




## బహుభాష సదస్సుకు ఆహ్వానం

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీ అక్క మహాదేవి బహుభాష జాతీయ సదస్సు సంస్కృతిక భవన్ ప్రారంభోత్సవ గ్రంథవిష్కరణ కార్యక్రమానికి న్యాల్కల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మారుతీ, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, సిద్దారెడ్డిలు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను మంగళవారం నాడు ఆలయ కమిటీ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అక్క మహాదేవి జాతీయ పురస్కర పురస్కారానికి తప్పని సరిగా హాజరు కావాలని డాక్టర్ రాజశేఖర్ శివ చారి కోరారు.

## వందేళ్ల ధర్మ సత్రం కూల్చివేత సరికాదు

**ధర్మ సత్రాన్ని తిరిగి పునర్నిమించాలి**



**తూప్రాన్, మేజర్ న్యూస్:**

తూప్రాన్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహ స్థలం ఉన్న ప్రాంతంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ధర్మ సత్రం కూల్చివేత ఘటన అన్యాయమని అంబేద్కర్ సంఘం నాయకుడు సర్గల నర్సింలం ఆరోపించాడు. దేవాలయ నిర్మాణం పూర్తయి ప్రారంభ దశలో ఉన్న వేళ, ప్రజా ఆస్తిని రాత్రికి రాత్రే కూల్చివేయడం అధికారులు చూస్తుండగానే జరిగిందా? లేక రాజకీయంగా అనుమతించిందేనా? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్రంగా ఉత్పన్నమవుతున్నాయి.ప్రజా ఆస్తుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిది కదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా, ధర్మసత్రాన్ని పునర్మించకపోతే ప్రజా ఉద్యమం తప్పదన్నారు.

## నేడు ఉపాధిహామీ చట్ట సవరణ పై నిరసనలు...

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్**

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**



నేడు మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం మండల కేంద్రంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,టిపిసిసి ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్,పార్టీ ప్రధాన కార్యదర్శి పాషా హాజరై కార్యక్రమంలో పాల్గొంటారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇట్టికార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆయా విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పార్టీ సర్పంచులు,ఉప సర్పంచులు, నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దామోదర్ కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మేజర్ న్యూస్, కొండపాక :**

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పత్తి వీరేశం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వీరశైవ లింగాయత్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు బద్రి మల్లేశం, ఉపాధ్యక్షులు కోరే మల్లేశం, ప్రధాన కార్యదర్శి పత్తి విజయ భూషణ్, దుద్దెడ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడు బలిజ రాజు, బలిజ నాగరాజు, వీరేశం, నాగమల్లేష్, రాజేష్, సిద్ది రాములు, పాల్గొన్నారు.

# జిల్లా పరిశీలన బృందం తనిఖీ.



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మొగుడంపల్లి మండలశీలో గుడిపల్లి మరియు విట్టునాయక్ తండ ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు మంగళవారం నాడు జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ జి.ప్రదీప్ కుమార్, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన ఎఫ్.ఎల్.ఎన్ అమలు తీరును మరియు విద్యార్థుల ప్రగతి నమోదు, 3వ తరగతి ఎఫ్, ఎల్, ఎస్ మొదటి మాక్ టెస్ట్ నిర్వహణ ప్రగతి ఏ విధంగా ఉందో పరిశీలించడం జరిగింది. గుడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ లక్ష్మి, ఉపాధ్యాయురాలు శరణ్య, తరగతి మోడల్ లెస్సన్ లను టీ.ఎల్.యం ద్వారా, సామర్థ్యాల ఆధారంగా బోధిస్తూ, విద్యార్థులకు చక్కటి బోధన అందిస్తున్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలు, తెలుగు దళంగా చదవడం, తప్పులు లేకుండా ఇంగ్లీష్ చదవడం జరిగింది.విద్యార్థులు ప్రవేట్ పాఠశాలల దీటుగా చదవడంలో చక్కటి ప్రదర్శన కనబరిచారని, ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకొని, సామర్థ్యాల ఆధారంగా బోధించి,విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సలహాలు సూచనలు ఇస్తూ, ఉపాధ్యాయుల పట్ల, విద్యార్థుల పట్ల జిల్లా పరిశీలన బృందం సంతృప్తి వ్యక్త పరచడం జరిగింది.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం



**మునిపల్లి మేజర్ న్యూస్:**

జాతీయ రహదారి మాస ఉత్సవం లో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ (ఖూా) ఆధ్వర్యంలో జాతీయ రహదారి65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో–రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ మరియు ఎకసైజ్ డిపార్టుమెంటు పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీల్ ప్రతినిధులు తెలిపారు.

# బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు పరిశ్రమ చేయూత

## లక్షన్నర రూపాయల విలువైన ఫర్నిచర్ అందజేత

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నికోమేక్ పరిశ్రమ డైరెక్టర్ కేంటరో మైతని మంగళవారం లక్షన్నర రూపాయల ఫర్నిచర్ ను హెచ్ఎం అంజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం అంజయ్య మాట్లాడుతూ... పాఠశాల ఉన్నతికి సహకరిస్తున్న పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. పాఠశాలకు విలువైన ఫర్నిచర్ , బీరువాలు , టేబుల్స్ , చైర్స్ అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చొరవ చూపుతున్న పరిశ్రమ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పరిశ్రమ ప్రతినిధులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న జూనియర్ అసిస్టెంట్ విజ్ఞాన్.



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలము, పోతుల బొగుడ గ్రామానికి చెందిన విజ్ఞాన్ ఉత్తమ సేవా అవార్డు పొందినారు. విజ్ఞాన్ జరా సంఘం మండలం ఎంపీడీవో కార్యాలయంలో, జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. 26- 1 -26 నాడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.విజ్ఞాన్ మాట్లాడుతూ! అవార్డు పొందినందుకు,ఎంతో సంతోషంగా ఉందన్నారు .మరింత బాధ్యత పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తోపాటు జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ..

## బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దండుగులు దొంగల కోసం పోలీసుల గాలింపు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

తాళం వేసిన ఇంట్లో పట్టపగలే దొంగలు పడి చోరీకి పాల్పడ్డ సంఘటన ఖలీల్ పూర్– మల్కాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్ల న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ – మల్కాపూర్ గ్రామానికి చెందిన నీలం జైపాల్ రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రోజు మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం మంగళవారం కూడా వెళ్లగా ఆయన భార్య తన ఇంటికి తాళం వేసి గుడికి వెళ్లింది. ఇటు వ్యవసాయ పనులు, గుడిలో పూజలు ముగించుకొని ఇంటికి రాగానే ఇంటి గేటు, తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో ఇంట్లో ఉన్న బీరువాను చూడగానే అందులో ఉన్న ఒక జత బంగారు మట్టీలు 5 గ్రాములు, బంగారు కమ్మలు 5 గ్రాములు, 7 చిన్న ఉంగరాలు 7 గ్రాములు, బంగారు లక్ష్మి, గణపతి, సాయిబాబా చిక్కలు 3 గ్రాములతోపాటు 70 గ్రాముల వెండి, రూ.50వేల నగదు ఎవరో గుర్తు తెలియని దొంగలించినట్లు గుర్తించారు. దీంతో బాధితులు హద్నూర్ పోలీసులను ఆశ్రయించారు. వెంటనే హద్నూర్ ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుజిత్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే గ్రామాల్లో దొంగతనాలను అరికట్టేందుకు వీలుంటుందన్నారు. అందుకు ఎవరైనా బయటకు వెళ్లితే పక్క ఇంటికి సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి ఏమైనా ఇబ్బందులకు తమకు సమాచారం అందించాలన్నారు.



# సంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపుపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆందోళన



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలో గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ &సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్‌చెరు మండలం కర్ధనూర్ గ్రామానికి తరలించాలన్న ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, హౌసింగ్ & ఐటీ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లేఖ రాశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రం కావడంతో అన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు ఇక్కడే కొనసాగాలని పరిపాలనా నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయని ఆయన లేఖలో తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలో ఉండటం వల్ల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉందని, దీనిని మారిస్తే వృద్ధులు, మహిళలు, రైతులు, దినసరి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయం తరలింపుతో ప్రయాణ దూరం పెరిగి, అదనపు ఖర్చులు, సమయ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ప్రభుత్వ సేవల సాఫీగా అందడంలో ఆటంకాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంగారెడ్డి నుంచే కొనసాగించేలా నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని మంత్రికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ లేఖ ప్రతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కూడా పంపించారు

# ఉపాధ్యాయునికి పాముకాటు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**



మూత్ర విసర్జనకు వెళ్ళిన ఓ ఉపాధ్యాయునికి పాము కాటు వేసి గాయాల పాలు చేసింది. ఇందుకు సంబంధించి ఉపాధ్యాయుడు శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చాల్కి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో మంగళవారం మూత్ర విసర్జన కోసం బయటికి వెళ్ళాడు. అయితే మూత్ర విసర్జన చేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న పామును గమనించకలేక పామును తొక్కాడు. దీంతో పాము ఆయనకు ఉన్న షూ కు చుట్టుకొని గాయాలపాలు చేయడంతో ఉపాధ్యాయుడు ఆ పామును చంపేశాడు. దీంతో ఉపాధ్యాయుడు భయాందోళనకు గురై తనను ఇక్కడ నుంచి వేరే పాఠశాలకు ట్రాన్స్ఫర్ చేయాలని హెచ్ఎంను కోరినట్లు ఉపాధ్యాయుడు శంకర్ తెలిపారు. కాగా ఇదే మండలం కాకిజన్వాడ గ్రామానికి చెందిన ఓ విద్యార్థి చాల్కి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థికి ఇటీవల పాముకాటు వేసి గాయాలు చేసిన విషయం తెలిసిందే. అయితే మండలంలో రెండు ఘటనలు జరగడంతో ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బహిందోళనకు గురవుతున్నారు. సర్కారు బడుల్లో మరుగుదొడ్లు నిర్మించి విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటకు వెళ్లకుండా చూడాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

# గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్ పై కార్యశాల



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగపూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలాకాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు. హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని తెలియజేశారు.రి

# ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవోదయ సిద్దు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్దు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# జాతర వేడుకలకు హాజరు కావాలని హరీష్ రావును కోరిన... మాజి చైర్మన్...
# ఘనంగా మినీ మేడారం సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు...




**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని శ్రీ సమ్మక్క సారక్క జాతర మహోత్సవంలో పాల్గొనాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు ఆహ్వానం అందజేసిన, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... అమీన్పూర్ డివిజన్ పరిధిలో మినీ మేడారం సమ్మక్క సారక్క జాతర అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నాం, ప్రజల విశ్వాసాలు గిరిజన సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సమ్మక్క సారక్క జాతర మహోత్స వంలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశామని తెలిపారు. సమ్మక్క సారక్క దేవతల దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.

# రిజిస్ట్రేషన్ ఆఫీస్ ను మరోచోటికి తరలిస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ జగ్గారెడ్డి హెచ్చరిక

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీస్, సంగారెడ్డి రిజిస్ట్రేషన్ ఆఫీస్ ను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదు అని జగ్గారెడ్డి హెచ్చరించారు. ఇంటి గ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరు తో పఠాన్ చెరు నియోజకవర్గం కర్ధనూర్ కు తరలించేందుకు అధికారుల నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తున్న కావాలంటే పఠాన్ చెరు సబ్ రిజస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్ చెరు కు తీసుకుపొండి నేను జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో మాట్లాడేవరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది నా సూచన హెచ్చరిక అని జగ్గారెడ్డి అన్నారు.

# ఘనంగా శ్రీ రేణుకాంబ విగ్రహ ప్రతిష్ట ఐదవ వార్షికోత్సవం

**పుల్కల్ మేజర్ న్యూస్;**



మండల పరిధిలోని పోచారం గ్రామంలో శ్రీ రేణుకాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం చేసి ఈరోజుకి ఐదు సంవత్సరాలు అయినందున గౌడ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి ప్రతి సంవత్సరం లాగా వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతి ఇంటి నుంచి తెలంగాణ సంప్రదాయ పద్ధతిగా ఆడపడుచులు నెత్తిన బోనాన్ని పెట్టుకొని డబ్బు సప్పులతో జోగుల నిత్యాలతో ఎల్లమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు గౌడ సంఘం నాయకులు యువజన సంఘాల నాయకులు భారీ ఎత్తున ప్రజలు పాల్గొని ఘనంగా వార్షికోత్సవ అని నిర్వహించారు.

